క్లుప్తంగా

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



మాట్లాడుతున్న బండ శ్రీనివాస్

హుజూరాబాద్: విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని హైస్కూల్ క్రీడామైదానం ఆవరణలో సీనియర్ క్రీడాకారులు జయం రవి, బండారి లవన్ ఇటీవల మృతిచెందగా వారి స్మారకార్థం ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు వొడితెల ప్రణవ్, రవీందర్‌రావు, ప్రభాకర్‌రావు, చింత శ్రీనివాస్ ఉన్నారు.

కేన్సర్ వ్యాధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం కూరపాటి ఆస్పత్రి సహకారంతో హుజూరాబాద్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో వాకర్స్ సభ్యులకు, హుజూరాబాద్ ప్రజలకు ఉచిత రక్త పరీక్షలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేశ్ మాట్లాడుతూ కేన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, వాకర్స్ ప్రెసిడెంట్ మక్కపెల్లి రమేశ్, డాక్టర్ కూరపాటి రాధిక తదితరులు ఉన్నారు.

సీపీఎస్ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు

గన్నేరువరం: సీపీఎస్ ఉద్యోగులపై కేంద్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని టీసీపీఈఏ స్టేట్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గుండ్లపల్లిలో మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలుచేస్తున్న రాష్ట్రాలకు అదనపు రుణాలు ఇవ్వబోమని కేంద్రం స్పష్టంచేసిందన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలతో సీపీఎస్ ఉద్యోగులకు తీవ్రనష్టం వాటిల్లుతోందన్నారు. దీంతో ఉద్యోగుల భవిత్యం అంధాకారంలో పడుతోందని కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. సీపీఎస్ రద్దుకు సీఎం కేసీఆర్ ఉద్యోగులకు పక్షపాతిగా నిలవాలని కోరారు. సీపీఎస్ రద్దుకోసం ఉద్యోగులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

రిజర్వాయర్ పనులు పూర్తిచేసి సాగునీరందించాలి

గంగాధర: నారాయణపూర్ రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందించాలని, నారాయణపూర్, మంగపేట, చర్లపల్లి గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా ప్రకటించాలని చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. మండలంలోని నారాయణపూర్ నిర్మాణం పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈనెల 10వ తేదీ వరకు రైతులకు సాగునీరందించకపోతే రైతులతో కలిసిఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు వన్నెల రమణారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య గంగయ్య, రామిడి రాజిరెడ్డి, చిప్ప చక్రపాణి, లచ్చయ్య, మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా సంత్‌గురు రవిదాస్ జయంతి

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ప్రపంచ గురువు సంతు శిరోమణి గురు రవిదాస్ జయంతి మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గురు రవిదాస్ బోధనలు ప్రపంచానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల రత్నం, కనకం వెంకటస్వామి, డాక్టర్ తడికమళ్ల శేఖర్, ఇల్లందుల సమ్మయ్య, అసిస్టెంట్ ఇంజినీర్ కొరుడు శ్రీకాంత్, జూపాక వీరస్వామి, గొర్రె చిరంజీవి, వేల్పుల ప్రభాకర్, ఎర్ర రాజు, మిడిదొడ్డి సంపత్, మేకల మల్లేశ్, సుదర్శన్, శ్రీనివాస్ ఉన్నారు.

మున్సిపల్ పన్ను తగ్గించాలని వినతి



చొప్పదండి: పెంచిన మున్సిపల్ పన్ను తగ్గించాలని పట్టణ మున్సిపల్ పన్నుల తగ్గింపు ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు ఆదివారం క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం ఇంద్రసేనారెడ్డి, కుల సంఘాల అధ్యక్షులు, ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ నియామకంపై ఉత్కంఠ వీడేదెప్పుడో?

- తొలిసారి దళిత మహిళకు అవకాశం
- నాలుగు నెలలుగా ఎదురు చూపులు

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కాలం ముగిసి 4 నెలలు గడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీ నియమకాలపై రిజర్వేషన్ ప్రకటించింది. ఈక్రమంలో తొలిసారి దళిత మహిళకు మార్కెట్ చైర్మన్ పదవి వరించిందని హర్షం వ్యక్తమైన సందర్భంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మార్కెట్ చైర్మన్ నియమకంపై దృష్టిసారించడం లేదు. పాలకవర్గం ఏర్పాటుకు బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు చైర్మన్ పదవి నియమకంపై స్పందన లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. రోజు రోజుకు అశావహుల సంఖ్య పెరుగుతుండడంతో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ పదవిపై ఉత్కంఠ నెలకొంటుంది.



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

ఆశావహుల వినతులు ..

దళితులకు తొలిసారి మార్కెట్ చైర్మన్‌పదవి దక్కుతుందని ఆశావహులు ప్రజాప్రతినిధులు, పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. ఈక్రమంలో చైర్మన్ పదవిపై సందిగ్ధత విడడం లేదు. కాలయాపన చేస్తుండడంతో చర్చనీయాంశంగా మారుతుంది.

నియమక ఆలస్యంపై వర్గపోరే కారణమా..?

మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నియోజకవర్గంలో పరిపాలన, రాజకీయంలో తనదైన శైలితో ముద్ర వేసుకున్నారు. అప్పుడు మార్కెట్ చైర్మన్ నియామకంలో అన్నితానై పార్టీ, నాయకులను ఒక్కతాటిపై నడిపించారు. ఈటల సూచించిన వారికి పదవి వరించింది. ఎలాంటి విభేదాలు లేకుండా పదవికాలం సాగేది. ప్రస్తుతం ఎమ్మెల్యే ఈటల పార్టీ మారడంతో బీఆర్‌ఎస్‌లో ఓ వర్గంపై మరోవర్గం పైచేయి సాధించేందుకు వర్గపోరు ప్రారంభించింది. బీఆర్‌ఎస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు వర్గాలుగా ఏర్పడడంతో సమన్వయం కోరవడిందని పలువురు చర్చించుకుంటున్నారు. చైర్మన్ పదవిపై అర్జీలు పెట్టుకున్న వారిలో ఎవరిని ఎంపిక చేయాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది.

ముందస్తు ఎన్నికలు అడ్డుగా మారనుందా!

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్తుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, సంకేతాలు వస్తున్న నేపథ్యంలో మార్కెట్ పాలకవర్గాన్ని నియమిస్తారా? పెండింగ్‌లో పెడతారా వేచిచూడాలి. ఒకవేళ నియామకం చేపడితే చైర్మన్ పదవి ఒక్కరికే దక్కుతుంది ఈ నేపథ్యంలో ఆశావహులు ఎన్నికల సమయంలో చీలిపోయి పార్టీ మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

పాలకవర్గ నియామకం అనివార్యం..

ఉత్తర తెలంగాణ జిల్లాలో అతిపెద్ద రెండవ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు పాలకవర్గం లేకుండా తొలిసారిగా నాలుగు నెలలుగా కొనసాగుతోంది. రైతుల క్రయ విక్రయాల్లో పత్తి ధరలు రోజురోజుకు పడిపోతున్నాయి. వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు తగ్గిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాలక వర్గం ఏర్పాటుతో రైతులకు ధరలు, సమస్యల విషయంలో హెచ్చు తగ్గులపై చర్చించి, రైతులకు న్యాయం చేసే అవకాశం ఉంటుందని, వెంటనే పాలకవర్గం నియామకం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆశావహులు వీరే

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మహిళా చైర్మన్ రిజర్వేషన్ విడుదలతో సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు వారి సతీమణుల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటీ రామస్వామి, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేశ్, కౌన్సిలర్ మారపల్లి బిక్షపతి, అంబాల ప్రభాకర్, చిలుముల శశికుమార్, మైస మహేందర్, కొత్తూరి సాగర్, గుల్లి ప్రతాప్ మరికొందరి సతీమణుల తరుపున చైర్మన్ పదవి కోసం పోటీపడుతున్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా శ్రీవేంకటేశ్వరుని కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



స్వామివారికి లక్ష తుల్యార్చన సేవలో పాల్గొన్న భక్తులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం శ్రీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వొడితెల కుటుంబ సభ్యులు స్వామివారికి, అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణోత్సవానికి ఆలయ చైర్మన్, మాజీ ఎంపీ లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ దంపతులు, శాతవాహన డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ రామకృష్ణారావు, వొడితల కిషన్‌రావు, శ్రీనివాస్‌రావు, డా.పవనకుమార్, కౌశిక్, ప్రణవ్, ఇంద్రనీల్ దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు, భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు.

ఘనంగా 'లక్షమల్లె, తుల్యార్చన'

జమ్మికుంట: మున్సిపల్ పరిధి వెంకటాద్రినగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం పంచదశ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వేంకటేశ్వరస్వామి, పద్మావతి, గోదాదేమి సమేత స్వామివార్లకు అర్చకులు లక్షమల్లె, తుల్యార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పురవీధులగుండా ఉత్సవ మూర్తులను రథంలో ఊరేగించారు. భక్తులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

భూలక్ష్మీ, మహాలక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠాపన

వీణవంక: మండలంలోని దేశాయిపల్లిలో భూలక్ష్మీ, మహాలక్ష్మీ, బొడ్రాయి, పోచమ్మ, దుర్గమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలుచేశారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు చేరో లక్ష విరాళం అందించారు. గ్రామస్తులు పోచమ్మ బోనాలు తీసి అనంతరం అన్నదానం చేశారు.

హుజూరాబాద్ పట్టణంలో...

హుజూరాబాద్: పట్టణంలోని కొత్తపల్లి ఇందిరానగర్‌లో భూలక్ష్మీ మహాలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొండ్ర విజయ నరేశ్, నాయకులు తదితరులు ఉన్నారు.

ముగిసిన మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు మల్లన్న పెద్దపట్నాలు, స్వామివారి కళ్యాణం, జాతర ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు వీరిని సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు.

శ్రీవిశ్వేశ్వరస్వామి, అన్నపూర్ణ సమేత కల్యాణం

జమ్మికుంట: పట్టణంలోని శివాలయం(బొమ్మలగుడి)లో శ్రీవిశ్వేశ్వరస్వామి, అన్నపూర్ణ సమేత కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేకపూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



శ్రీవిశ్వేశ్వరస్వామి కల్యాణం వీక్షిస్తున్న భక్తులు



మల్లికార్జునస్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



దేశాయిపల్లిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జమ్మికుంట: కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రానున్న రోజుల్లో బీజేపీని ప్రతీ బూత్‌స్థాయికి తీసుకెళ్లాలని కార్యవర్గానికి సూచించారు. వార్డుల్లోని పలు సమస్యలపై చర్చించామన్నారు. మున్సిపల్ అవినీతి, అక్రమాలపై ఉద్యమించాలని, ప్రజల సమస్యలు పరిష్కారానికి ఉద్యమిస్తామన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వాడవాడల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, దొంతుల రాజ్‌కుమార్, పల్లపు రవి, తిరుపతి శ్రీనివాస్, ఇటుకాల స్వరూప, రాజేష్‌ఠాకూర్, మోడెం రాజు, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో అభివృద్ధి శూన్యం

గంగాధర: చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో అభివృద్ధి చెందడం లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. మండలకేంద్రంలో బీజేపీ కార్యవర్గం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే సొంత గ్రామమైన నారాయణపూర్ రిజర్వాయర్ చెరువుకట్ట తెగిపోవడంతో రైతులకు సాగునీరందక పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులు దారి మళ్లీస్తున్నారనిఆరోపించారు. సమావేశంలో జిల్లా కోశాధికారి రామానుజం, మండల అధ్యక్షుడు కోల అశోక్, నాయకులు పంజాల ప్రశాంత్, రెండ్ల శ్రీనివాస్, మోతె శ్రీహరిరెడ్డి, సుద్దాల రవీందర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషిచేయాలి

మానకొండూర్: బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పద్మావతి కల్యాణ మండపంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలనతో బీ ఆర్ఎస్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, రా నున్నది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. కార్యకర్త లు బూత్‌స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను పెంపుపై ఎమ్మెల్యే స్పందించాలి

చొప్పదండి: మున్సిపాలిటీలో అడ్డగోలుగా పెంచిన ఇంటిపన్నులపై ఎమ్మెల్యే రవిశంకర్ స్పందించి పన్నులు తగ్గించాలని బీజేపీ పట్టణ ఇన్‌చార్జి మేకల ప్రభాకర్‌యాదవ్ డిమాండ్ చేశారు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సుల్తానాబాద్ పట్టణంలో పెంచిన ఇంటిపన్నులను ప్రతిపక్షాల ఒత్తిడితో సగంమేర తగ్గించారని, చొప్పదండి లో కూడా తగ్గించాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో పెంచిన పన్నులపై బీజేపీ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతోందని హెచ్చరించారు. చేపూరి సత్యనారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మల్లేశం, వెంకటరమణ, శ్రవణ్, సమర్, రామకృష్ణ, సుధాకర్, సంతోశ్‌గుప్త, పాల్గొన్నారు.

పక్కాభవనాలు నిర్మించాలి

ఇల్లందకుంట: మండలం ఏర్పాటై ఆరేళ్లు గడిచిన ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే నిర్మించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో బీజేపీ కార్యవర్గ సమావేశం తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించి పలు అంశాలపై తీర్మానించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ ఆధీనంలో ఉన్న తహసీల్దార్, పోలీస్‌స్టేషన్‌లకు వెంటనే పక్కా భవనాలు నిర్మించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. 24గంటల విద్యుత్ అందించాలన్నారు.

అన్నివర్గాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- మొగిలిపాలెంలో శాలివాహన సంఘం భవనం ప్రారంభం



సంఘ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్: అన్నివర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషిచేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మొగిలిపాలెంలో రూ.8లక్షలతో నిర్మించిన శాలివాహన సంఘం భవనాన్ని ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. త్వరలో రూ. 50 లక్షలతో ఫంక్షన్‌హాల్ నిర్మిస్తామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కి ఘన స్వాగతం పలికారు. చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్‌విగ్రహం, బాబుజగ్జీవన్‌రాం విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం తిలక్ ప్రియారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఇనుకొండ జితేందర్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, ఉన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు కృషిచేస్తా



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

చొప్పదండి: ప్రతీ గ్రామంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు, అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని కోనేరుపల్లిలో గ్రామపంచాయతీ నూతన భవననిర్మాణంతో పాటు, సీసీరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రూ.73కోట్లతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, మాచర్ల వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లిలో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఆరుగురు కల్యాణలక్ష్మి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు అందించారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు శుక్రుద్దీన్, ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ కోల రమేశ్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎల్కపల్లి లచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల చేయూత



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఇల్లందకుంట: మండలంలోని సీతంపేట ప్రాథమిక పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఎస్ఎంసీ చైర్మన్ మక్కపల్లి కుమారస్వామి హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పూర్వవిద్యార్థులతో సమావేశం నిర్వహించి పాఠశాలలో సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. స్మార్ట్‌టీవీ డ్యూయల్ డెస్కస్ బెంచీలు, ఆటవస్తువులు, గ్రీనరీ వాల్ పెయింటింగ్, డ్రాయింగ్స్ తదితర అంశాలను చర్చించి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి, ఉపాధ్యాయులు మాలతి, గ్రామస్తులు తెడ్ల చిన్న సమ్మయ్య పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి సన్నిధిలో సినీ ఆర్టిస్టు పూజలు



మల్లన్న సన్నిధిలో షకలక శంకర్

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామం శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దళారి సినిమా హీరో షకలక శంకర్, దర్శక నిర్మాతలు గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, పీఆర్‌వో బుర్ర రాజ్‌కోటి, సిబ్బంది స్వామివారిని దర్శించుకున్నారు. దళారి సినిమా విజయవంతం కావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ పర్శరాములు, నాయకలు తోట కోటేశ్వర్లు వారిని సన్మానించి, తీర్థప్రసాదాలు అందించారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి: మండలంలోని ముదిమానిక్యం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం గ్రామాధ్యక్షుడు కోనేటి రాజుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ రూ.5 లక్షల ఎల్‌ఓసీ కాపీ అందించారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గీకురు రవీందర్, ముదిమానిక్యం ఉపసర్పంచ్ ముంజ శిరీష, చిగురుమామిడి గ్రామ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ. సర్వర్‌పాషా, నాయకులు ముంజ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

దారిద్ర్య నిర్మూలనకు బడ్జెట్ కేటాయించాలి



మాట్లాడుతున్న సంపత్

మానకొండూర్: దారిద్ర్య నిర్మూలనకు ఉత్పత్తి రంగానికి దోహదపడే బడ్జెట్ కేటాయింపులు చేయాలని సీపీఎం జోన్‌కార్యదర్శి సుంకరి సంపత్ అన్నారు. మండలంలోని సదాశివపల్లిలో సీపీఎం జోన్‌కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బడ్జెట్ కేటాయింపులో సవరణలు చేసి సామాన్యులకు అందుబాటులో ఉండేలా రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సాగునీటి వనరులకు నిధులు ఇవ్వాలని కోరినప్పటికీ కేంద్రం నిరాకరిస్తోందన్నారు. కార్యదర్శి చౌదరిసంపత్, మర్రి పోచయ్య, కలవేని శ్రీనివాస్, గంగారాం, పండు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న శ్యాంప్రసాద్

చిగురుమామిడి: మండలకేంద్రంలో ఆదివారం 108 అంబులెన్స్ డ్రైవర్ సులుగూరి విజయ్‌కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా అతని భార్య రజితకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించారు. కమలాపూర్‌కు చెందిన విజయ్ గతేడా ది హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీదారుడి గా చేరడంతో ఇన్సూరెన్స్ క్లైయిమ్ చేసి అధికారులు చెక్కును మృతుడి భార్యకు అందించారు.

బీజేపీలో చేరిన యువకులు



చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామంలో బొమ్మ శ్రీరాంచక్రవర్తి సమక్షంలో 50మంది యువకులు బీజేపీలో చేరగా పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెండ్యోట రఘునాథచారి, కూన సంతోష్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు గట్టు ఎల్లయ్య, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

వీణవంక: గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమైందని, బీఆర్‌ఎస్ పార్టీపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని సింగిల్‌విండో మాజీ చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి హితవు పలికారు. నర్సింగాపూర్‌లో సమావేశం నిర్వహించారు.